# అపొస్తలుడైన పౌలు తన ఉత్తరాల ద్వారా నూతన విశ్వాసులను బలపర్చాడు

**ప్రార్థన :** ప్రియ ప్రభువా, నూతన సంఘాల నిమిత్తం పౌలు ఏం చేశాడో, మరియు వారికేమి వ్రాశాడో తెలుసుకొని దానిని ప్రశంసించడానికి ఈ పిల్లలకు సహాయం చేయి.

బిడ్డల వయస్సు, పరిణితి మరియు వారి అవసరతలకు అనుగుణంగా అభ్యాస క్రియలను ఎన్నుకోండి.

పౌలు వ్రాసిన ఉత్తరాలను గూర్చి వారికి బోధించడానికి అన్నింటికన్నా చిన్నదైన "ఫిలెమోనుకు వ్రాసిన ఉత్తరాన్ని చదివి సిద్ధపడండి దానిలో క్రింది విషయాలను కనుగొనండి.

- పౌలు తన్నుతాను ఏమని సంభోదించుకొన్నాడు? *(1వ వచనం)*
- ఫిలెమోనుకు ఏముండాలని అతడు ఆశించాడు? *(3వ వచనం)*
- ఫిలెమోను కొరకు అతడేం చేశాడు? *(4–6వ వచనాలు)*
- పౌలు ఎవరి పక్షాన ఫిలెమోనును ఒక కోరిక కోరాడు? *(10–14వ వచనాలు)*
- ఫిలెమోను ఏమి చేయాలని పౌలు కోరాడు? *(15–18వ వచనాలు)*



పౌలు ఫిలెమోనుకు ఎందుకు ఉత్తరం వ్రాశాడో పిల్లలకు చెప్పండి. పై ప్రశ్నలకు ఇవ్వబడిన జవాబుల ఆధారంగా వారిని ప్రశ్నలడగండి.

పౌలు తన ఉత్తరాలలో కొన్నింటిని వ్రాస్తున్నప్పుడు ఎందుకు జైలులో ఉన్నాడో వివరించండి.

- ప్రాచీన రోమా సామ్రాజ్యాన్ని పాలించిన చక్రవర్తులు ఇంకెన్నో ఇతర దేశాలను కూడా పరిపాలించారు. వారు చాలా అహంకారులు. క్రైస్తవులను బంధించి చెఱసాలలో ఉంచేవారు. తమ చక్రవర్తుల విగ్రహాలను పూజించడానికి ఇష్టపడని వారిని హతమార్చేవారు.
- అపొస్తలుడైన పౌలు రోమా చెఱసాలలో అనేక సంవత్సరాలు గడిపాడు. అక్కడి నుండే ఉత్తరాలు వ్రాయడం ద్వారా నూతన విశ్వాసులను మరియు నూతనంగా స్థాపించబడిన సంఘాలను బలపర్చేవాడు.

పౌలు వ్రాసిన కొన్ని సంఘటనలను నాటికగా ప్రదర్శించండి వాటిలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు.

- సంఘ ఆరాధన యొక్క ముఖ్య నాయకునితో కలిసి పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- చిన్న పిల్లలు సిద్ధపడడానికి పెద్ద పిల్లలు సహాయపడేలా చూడండి.

- పెద్ద పిల్లలుగానీ లేదా పెద్ద వాళ్ళుగానీ ఫిలెమోను, పౌలు మరియు కథకుని పాత్రలు ధరించాలి. పౌలు పాత్రధారి ఒక సంచీని భుజానికి వేసుకొని బైబిల్ చేతిలో పట్టుకోవాలి.
- చిన్న పిల్లలేమో రాళ్ళు విసిరేవారు చెఱసాల అధికారి దొంగలు మరియు ఒనేసిము పాత్రలను ధరించాలి.

**కథకుడు :** బైబిల్‌లో ఉన్న ఉత్తరాలతో ఒకదానిని గూర్చి ఒక బానిస ఏం గుర్తుపెట్టుకొన్నాడో వినండి.

**ఒనేసీము :** ఫిలెమోనుకు దూరంగా పరుగెత్తుతాడు.

**ఫిలెమోను :** "ఒనేసీము తిరిగి రా! నీవు దొంగతనం చేస్తున్నావా పనికిమాలిన బానిసా!"

**కథకుడు :** దూరప్రాంతంలో ఒనేసీము పౌలును కలుసుకొన్నాడు. అతడు ఒనేసీమును యేసు నొద్దకు నడిపించాడు మరియు తిరిగి ఫిలేమోను వద్దకు పంపించాడు.

**ఒనేసీము :** ఫిలేమోను వద్దకు వెళ్ళి ఒక ఉత్తరమిస్తాడు.

**ఫిలెమోను :** "ఒనేసీము తిరిగి వచ్చావన్నమాట! (ఉత్తరం చూస్తాడు) ఈ ఉత్తరం పౌలు వ్రాశాడు. నిన్ను తిరిగి చేర్చుకొమ్మన్నాడు అయితే బానిసగా కాదు ఒక క్రైస్తవ సోదరునిగా! అవును నీవిప్పుడు స్వతంత్రుడవు. మనిద్దరం కలసి యేసును సేవిద్దాం (ఒనేసీమును కౌగిలించుకొంటాడు)

**కథకుడు :** పౌలు జైలులో ఉన్నప్పుడు అబద్ధ బోధకులు కొరింథుకు వచ్చారు. వారు చెప్పిన అబద్ధాలలో ఒకటి వినండి.

**అబద్ధకుడు :** పౌలు అపొస్తలుడుగా పిలువబడే యోగ్యత సంపాదించలేదు. కాని నాకాఅర్హత ఉంది. నేను నిజమైన అపొస్తలున్ని. మీ సంఘాన్ని సరిగ్గా నడిపించగలను. మీరంతా మీ కానుకలు నాకివ్వండి.

**కథకుడు :** ఈ పొరపాటు సరిదిద్దుకొమ్మని పౌలు కొరింథు సంఘానికి వ్రాశాడు. అయనేం వ్రాశాడో వినండి.

**పౌలు :** 2 కొరింథి 11:13–14 గట్టిగా చదవాలి.

**అబద్ధకుడు :** నేను సాతానును సేవిస్తాను కాని విశ్వాసులను మోసం చేయడానికి ఆత్మసంబంధమైన పదాలు వాడుతాను. (వికటంగా నవ్వుతాడు)

**పౌలు :** 2 కొరింథి 11:23–24 చదవాలి.

**జైలు అధికారి :** పౌలు దగ్గరి నుండి బైబిల్‌ను, సంచీని లాగేసుకోవాలి. అతన్ని కట్టిపడేసి కొరడాతో కొట్టినట్టుగా చేయాలి. గట్టిగా కొడుతున్నట్టు చేతిని వేగంగా ఊపాలి. చేయెత్తిన ప్రతిసారి కొడుతున్న దెబ్బలను లెక్కిస్తున్నట్టుగా సంఖ్యను గట్టిగా చెప్పాలి. 35 దగ్గర లెక్కించడం మొదలుపెట్టి 39 దగ్గర ఆపాలి.

**పౌలు :** ప్రతి కొరడా దెబ్బ తర్వాత బాధతో గట్టిగా అరవాలి. 39 దెబ్బల తర్వాత కుప్పకూలినట్టుగా పడిపోవాలి. ఒక్క నిముషం ఆగి లేచినిలబడి సంచీని, బైబిల్‌ను తీసుకోవాలి. తర్వాత 2 కొరింథి 11:25 చదవాలి.

**రాళ్ళు విసిరేవాళ్ళు మరియు అబద్ధనాయకుడు :** పెద్దపెద్ద రాళ్ళు పౌలు మీదికి విసురుతున్నట్టుగా నటించాలి.

**పౌలు :** బాధతో పెద్దగా అరిచి తిరిగి పడిపోవాలి.

**కథకుడు :** పౌలు కొరింథీయులకు వ్రాసిన మరికొన్ని విషయాలు విందాం.

**పౌలు :** సంచీ మరియు బైబిల్ తీసుకొని నిలబడి 2 కొరింథి 11:26 చదవాలి.

**దొంగలు :** మెల్లగా నడుస్తూ పౌలు వెనకే నక్కినక్కి రావాలి. తర్వాత "అతని సంచీలో ఏమో ఉంది" "పదండి అతన్ని దోచుకొందాం" "సంచీ లాక్కుందాం" "అతన్ని కొట్టి తీసుకోవాలి" అని ఒక్కొక్క మాట గట్టిగా అరుస్తున్నట్టుగా అనాలి. (పౌలునుకొట్టినట్టుగా నటించి, నేలమీద పడేటట్టునెట్టి సంచీ లాక్కొని పరుగెత్తాలి)

**పౌలు :** దొంగలు దాడి చేసినప్పుడు పడిపోవాలి.

**కథకుడు :** పౌలు ఉత్తరంలోని మరికొన్ని విషయాలు విందాం.


**పౌలు :** లేచినిలబడి 2 కొరింథి 11:27–28 వచనాలు చదవాలి.

**కథకుడు లేదా ఒక పెద్ద పిల్లవాడు :** నాటికను ప్రదర్శించడానికి సహాయపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెల్లించాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల ముందు ప్రదర్శించినట్టయితే ఈ పాఠం మొదట్లో పిల్లలు జవాబిచ్చిన ప్రశ్నలను పెద్దవారి నడగవచ్చు. యేసును గూర్చిన సువార్తను వివిధ దేశాలకు తీసుకొని వెళ్ళే నిమిత్తం పౌలు అనుభవించిన శ్రమలను పేర్కొనమని పిల్లలను మరియు పెద్దలను అడగాలి.

చేతిలో కొరడాతో కోపంగా చూస్తున్న వ్యక్తి పటాన్ని గీయండి. దానిని చూస్తూ పిల్లలు కూడా పటం గీయడానికి ప్రయత్నించాలి.

- ఆరాధన సమయంలో పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు చూపించాలి.
- ప్రేమ పూర్వకమైన ఉత్తరాలు వ్రాసే పౌలు ప్రజలకు పరిచర్య చేయడానికి ఎన్ని శ్రమలు అనుభవించాడో ఇది వివరిస్తుదని వారికి చెప్పాలి.



**కంఠత వాక్యం :** చిన్న పిల్లలు 1 యోహాను 2:12ను పెద్ద పిల్లలు 1 యోహాను 2:12–14ను కంఠస్థం చేయాలి.

**కవిత :** 1 యోహాను 2:12, 13 మరియు 14 వచనాలను ముగ్గురు పిల్లలు ఒక్కొక్క వచనం చొప్పున చెప్పాలి.

పెద్దపిల్లలు పౌలును గూర్చి అతడు వ్రాసిన ఉత్తరాలను గూర్చి కవితలు, పాటలు వ్రాయాలి.

**ప్రార్థన :** పరలోకమందున్న మా తండ్రీ, మమ్ములను ప్రోత్సహించడానికి, సరిదిద్దడానికి మరియు బలపర్చడానికి పరిశుద్ధాత్ముడు బైబిల్‌లో మా కొరకు పొందుపర్చిన అద్భుతమైన ఉత్తరాలనుబట్టి నీకు వందనాలు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net